కేయూ డాక్టరేట్స్ అసోసియేషన్ ఏర్పాటు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21 : కాకతీయ యూనివర్సిటీలో అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్స్(ఏ కేయూడీ) నూతన కార్యవర్గా న్ని వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొల్లు నర్సింహారావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ రంగారెడ్డి, చిలువేరు రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు.

'పీహెచ్‌డీ విద్యార్థులకు న్యాయం చేయాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21 : కేయూలో పీహెచ్‌డీ సెలక్షన్ కమిటీ, హెచ్ వోడీ, డీన్ అండ్ ఫ్యాకల్టీ సోషల్ సెన్స్ ద్వారా నియమించిన కొంతమంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి, న్యాయం చేయాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ కోరారు. గురువారం కేయూ వీసీని కలిసి విన్నవించారు. తక్కువ మార్కులు వచ్చినా కొంతమందికి పీహెచ్‌డీలో సీట్లు ఇచ్చారని, ఎంత పోరాడినా కొంతమందికి ప్రవేశం కల్పించలేదని తెలిపారు. ఆయన వెంట ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, ఎం యాకయ్య, దేశగాని అశోక్ ఉన్నారు.

డీఆర్‌డీవోగా మేన శ్రీను

హనుమకొండ, నవంబర్ 21 : హనుమకొండ డీఆర్‌డీవోగా మేన శ్రీనుకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ డీఆర్‌డీవోగా పనిచేస్తున్న కే నాగపద్మజను బదిలీ చేస్తూ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఉత్తర్వులు పేర్కొంది. మేన శ్రీను గతంలో ఫారిన్ సర్వీస్‌లో భాగంగా హనుమకొండ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి, ఆగస్టు నెలలో మదర్ డిపార్ట్‌మెంట్ పంచాయతీరాజ్‌కు రిపోర్టు చేశారు. అప్పటి నుంచి పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న ఆయనను హనుమకొండ డీఆర్‌డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కాజీపేటలో అన్నదానం

కాజీపేట, నవంబర్ 21 : కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో సౌల్స్ ఆఫ్ క్రైస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు ప్రారంభించారు. కార్పొరేటర్ సంకు నర్సింగరావు, ఎస్సై రమణ కుమార్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీ అర్జుల సంపత్‌రెడ్డి, తండ్రి: రాంచంద్రారెడ్డి గారు ఈ దిగువ చూపబడిన ఆస్తిని తనఖాగా పెట్టి రుణం కొరకు HDFC Bank, Hanumakonda Branch వారిని సంప్రదించినారు. ఈ దిగువ చూపబడిన ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 739/1983 అమ్మినవారు తోటం మెట్‌రాములు మరియు ఇతరుల తరపున వారి జి.పి.ఏ. హోల్డర్ కిషన్‌రావు, కొన్నవారు గుండా సోమయ్య ఇట్టి దస్తావేజు పోయినవని తెలిపినారు. కావున, ఇట్టి లావాదేవీలపై ఎవరైనా అభ్యంతరాలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా ఈ దిగువ చూపబడిన అడ్రస్‌కు తెలియజేయగలరు. సకాలంలో ఎలాంటి అభ్యంతరాలు రానిచో HDFC Bank, Hanumakonda Branch వారు వారి నియమ నిబంధనల ప్రకారం ఇట్టి ఆస్తిని తనఖాగా పెట్టుకొని శ్రీ అర్జుల సంపత్‌రెడ్డి గారికి రుణం మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోగలరు.

ఆస్తి షెడ్యూల్: హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, ఎక్సైజ్ కాలనీలోని గృహం నెం. 2-7-513/3, దీని యొక్క సర్వే నెం. 49 & 46 (పాతది), 442 & 443 (కొత్తది), దీని యొక్క విస్తీర్ణం 366.25 చ.గజాలు. ఇందుకు హద్దులు: తూర్పు: పి.జయగారి ఖాళీ స్థలం, పడమర: ఎం.కవిత గారి గృహం, ఉత్తరం: 30 ఫీట్ల రోడ్, దక్షిణం: ఎం.మాధవరావు ఇం.నెం. 2-7-510/1 & ఎ.దామోదర్‌రావు ఇం.నెం. 2-7-511.

Sd/- B.B. PRASAD, Advocate
1-7-840/206, Lahari Bharathi Apartments, Hunter Road, Opp: Warangal Public School, Hanumakonda, **Cell: 9849558583.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MUDIDE RAJITHA** (New Name), previously called **MUDIDE RAJITA** (Old Name), and residing at H.No. 6-6-9/D, Saraswathi Nagar Road Number-3, Sai Nagar Colony, Gopalpur, Hanamkonda Mdl., Hanumakonda District-506009, T.G., India, and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

టీజీవో అసోసియేషన్ నూతన కార్యవర్గాల ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

హనుమకొండ, నవంబర్ 21: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల నూతన కార్యవర్గాలను గురువారం హనుమకొండ ఐడీవోసీ ప్రాంగణంలోని టీజీవో భవన్‌లో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీ జాక్ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, సహ అధ్యక్షుడు బీ శ్యామ్, ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఏ జగన్మోహన్ రావు, కోశాధికారి ఎం ఉపేందర్‌రెడ్డి, దీపారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారులుగా ఉపేందర్‌రెడ్డి, ఈగ వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ఎన్నికల అధికారులుగా మురళీధర్‌రెడ్డి, నాగా నారయణ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

హనుమకొండ జిల్లా కార్యవర్గం

టీజీవో అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా డీ మురళీధర్‌రెడ్డి, సెక్రటరీగా డాక్టర్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్‌గా పీ రాజేష్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఏ శ్రీనివాస్‌కుమార్, ఉపాధ్యక్షులుగా అస్నాల శ్రీనివాస్, పీ వెంకటేశ్వరరావు, ఎండీ అన్వర్ హుస్సేన్, డాక్టర్ రాంకుమార్ రెడ్డి, వై శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది ఆంజనేయులు, ఎం చంద్రశేఖర్, జీ రఘుపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ టీ మహేశ్ కుమార్, టీ మాధవరెడ్డి, ఎం సంతోష్, డీ సతీశ్‌రెడ్డి, వీ రవిప్రసాద్, ఇ శ్రీనివాస్‌రావు, ఉమెన్ జాయింట్ సెక్రటరీగా బీ భాగ్యలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వాసం శ్రీనివాస్, కే రవీంద్ర, సీహెచ్ శ్యాముల్ ఆనంద్‌రావు, పబ్లిసిటీ సెక్రటరీలుగా ఎండీ గులామ్ యాజ్దాని, జీ నాగరాజు, ఆఫీస్ సెక్రటరీలుగా డాక్టర్ వీ విక్రమ్, జీ వినోద్‌కుమార్, కల్చరల్ సెక్రటరీలు ఎన్ ఉదయ్‌కుమార్, డీ కవిత, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీగా జీ రమేశ్‌కుమార్, ఈసీ మెంబర్లుగా సీ చేతన్‌రెడ్డి, డాక్టర్ బేతి వినయ్, డాక్టర్ జీ రాజేశ్వర్ కుమార్, ఏ క్రిష్ణవేణి ఎన్నికయ్యారు.

వరంగల్ జిల్లా కార్యవర్గం

టీజీవో అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా జీ రాంరెడ్డి, సెక్రటరీగా పీఎస్ ఫణికుమార్, ట్రెజరర్‌గా ఇ వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కే అనురాధ, ఉపాధ్యక్షులుగా ఎం చంద్రశేఖర్, డాక్టర్ బీ రాజేశ్‌రెడ్డి, ఎం నీరజ, జే విజయ సారథి, డాక్టర్ బీ సుధీర్ గౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పీ భాగ్యలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా పాక శ్రీనివాసులు, కే రాజు, సీహెచ్ యాకయ్య, బీ మధుసూదన్‌రెడ్డి, ఎన్ రవీందర్‌రెడ్డి, మహిళా జాయింట్ సెక్రటరీగా కే మధురిమ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డీ సాయిరాజ్, బీ రవి, పబ్లిసిటీ సెక్రటరీలుగా డాక్టర్ జీ రాజేశ్వర్ కుమార్, వీ సదానందం, ఆఫీస్ సెక్రటరీలుగా ఏ రాంచందర్‌రావు, డాక్టర్ మైదం రాజు, కల్చరల్ సెక్రటరీలుగా బీ సతీశ్ కుమార్, పీ శ్రీకాంత్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీగా జీ సుధీర్ కుమార్, ఎండీ ఇస్మాయిల్, ఈసీ మెంబర్లుగా బీ విజయ నిర్మల, బింగి హేమలత, కే శ్రీధర్, డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి, పీ పవిత్ర ఎన్నికయ్యారు.

బ్యాంకుల భద్రతపై ఆరా తీసిన పోలీసులు

సుబేదారి/నయీంనగర్/కాజీపేట/ఐనవోలు,నవంబర్ 21 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి ఎస్‌బీఐలో మూడు రోజుల క్రితం దొంగలు పెద్ద మొత్తంలో బంగారు ఆభరాణాల చోరీకి పాల్పడిన నేపథ్యంలో పోలీసు అధికారులు అలర్ట్ అయ్యారు. సీపీ అంబర్‌కి శోర్ ఝా ఆదేశాల మేరకు కేయూసీ, కాజీపేట, సుబేదారితోపాటు కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు క్షేత్రస్థాయిలో బ్యాంకులకు వెళ్లి భద్రతా చర్యలపై ఆరా తీశారు. సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా? లాకర్స్ పనితీరు, అలారం సిస్టం నుంచి బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చోరీలు జరుగకుండా భద్రత చర్యలు తీసుకోవాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ రవికుమార్, ఎస్సై బొజ్జ రవీందర్, కాజీపేట పరిధిలో సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ఐనవోలు మండల కేంద్రంలో ఉన్న ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, డీసీసీ బ్యాంక్, కొండపర్తిలోని యూనియన్ బ్యాంక్, పంథినిలోని ఆలహాబాద్ బ్యాంక్ బ్రాంచీలను ఎస్సై పస్తం శ్రీనివాస్ పరిశీలించారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

ఎల్కతుర్తి, నవంబర్ 21 : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన నీరటి రాము(33) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాము హనుమకొండలోని చికెన్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అతడు మద్యానికి బానిసయ్యాడు. అలాగే, ఇంకా పెళ్లి కాదని మనస్తాపం చెందాడు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఎల్కతుర్తిలో పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి తల్లి కోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బంగారాన్ని అప్పగించిన పోలీసులు

కమలాపూర్, నవంబర్ 21 : పాత చీరలతో పాటు పోగొట్టుకున్న 12.5 గ్రాముల బంగారాన్ని కమలాపూర్ పోలీసులు వెతికి పట్టుకుని అప్పగించారు. కమలాపూర్ సీఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన చెరిపల్లి ఉష పాత చీరలకు ప్లాస్టిక్ వస్తువులు అమ్మే వ్యాపారికి చీరలను విక్రయించింది. అయితే, పాత చీరలలో దాచిన 12.5 గ్రాముల బంగారం కూడా పోవడంతో ఉష పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు విచారణ చేపట్టి బంగారాన్ని గుర్తించి బాధితురాలికి గురువారం అప్పగించారు. దీంతో పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్చకుడు, సిబ్బందికి మెమోలు జారీ

ఐనవోలు, అక్టోబర్ 21 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ అర్చకుడు, సిబ్బందికి గురువారం అధికారులు మెమోలు జారీ చేశారు. ఈ నెల 17న ఐనవోలు మల్లికార్జునస్వామి ఆర్చి నిర్మాణానికి ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మల్లన్న టీం సభ్యులు రూ.1.50 లక్షల విరాళం చెక్కును ఆలయ అర్చకుడు మధుకు అందజేసిన ఫోటో వాట్సప్‌లో వైరల్‌గా మారింది. కానీ, దాతలు అందజేసిన విరాళం, చెక్కు వివరాలను ఆలయ అధికారుల దృష్టికి తీసుకరాకపోగా, సంబంధిత చెక్కులను కూడా అందజేయని కారణంగా అర్చకుడితోపాటు ఆలయ ఇన్‌చార్జి తిరుమలేశ్, సిబ్బంది ఎస్ రాజు, కన్నయ్యలకు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు మెమో జారీ చేశారు.

మత్స్యకారుల నిరసన

హనుమకొండ, నవంబర్ 21 : వడ్డేపల్లి చెరువులోని గుర్రపుడెక్కను తొలగించాలని డిమాండ్ చేస్తూ చెరువు వద్ద మత్స్యకారులు గురువారం నిరసన తెలిపారు. గుర్రపు డెక్కను తొలగించాలని మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వారే స్వయంగా తొలగించుకొని నిరసన తెలిపారు. మత్స్యకారుల నిరసనకు 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకారులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

'బలపడాలంటే రాజ్యాధికారం రావాలి'

మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు

హనుమకొండ, నవంబర్ 21 : బీసీలు ఆర్థికంగా బలపడాలంటే రాజకీయంగా రాణించాలని, అందుకు రాజ్యాధికారం అవసరమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. గురువారం బీసీ ఐక్యవేదిక మేధావుల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ కళాశాలలో బీసీ ఉద్యమ నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, సమస్యల పరిష్కారం అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చిరంజీవులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల మధ్య సఖ్యత లేక రాజకీయంగా రాణించలేకపోతున్నారన్నారు. బీసీలు ఐక్యంగా ఉండాలన్నారు. కుల గణనతో బీసీలకు మరింత లాభం జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, ఓబీసీ కోకన్వీనర్ గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాడ్నాల నరేందర్, కోశాధికారి వైద్యం రాజగోపాల్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, చందా మల్లయ్య, వేణుగోపాల్, డాక్టర్ కూరపాటి రమేశ్, చేరాల సూర్యనారాయణ, మేధావులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21 : ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తున్న నగరంలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డీ తిరుపతి, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేట్ జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21 : ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని కార్యాలయంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతి ఐక్యతను చాటే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని సంఘాలు, పార్టీలకతీతంగా నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, కట్ల విజయ్, ఆళ్ల నరేశ్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్, ఈరబోయిన వినోద్, నాయకులు కూతురు రాజు, నీరటి రాజు, పిట్టల రమేశ్, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, చిరుత వెంకటేశ్వర్లు, తోట రమేశ్ పాల్గొన్నారు.

కాజీపేట సోమిడిలో..

కాజీపేట : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని కాజీపేట సోమిడిలో స్థానిక మత్స్యకారుల సొసైటీ ఆధ్వర్యంలో జెండా పండుగను నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు సుంచు రాఘురాం ముఖ్యఅతిథిగా పాల్గొని జెండావిష్కరించారు. నాయకులు సుంచు చంద్రయ్య, సుంచు కృష్ణ, శ్రీహరి, అశోక్, పెసరు రాజేశ్, కిరణ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు కూరపాటి రమేశ్, నరేశ్‌కుమార్

పైల్స్‌పై ముక్తిలేజర్ అవగాహన ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21 : వరల్డ్ పైల్స్ డేను పురస్కరించుకుని హనుమకొండలోని ముక్తిలేజర్ పైల్స్ క్లినిక్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. పైల్స్‌తో బాధపడేవారి కోసం తెలంగాణలోనే మొదటి ప్రత్యేక హాస్పిటల్‌ను వరంగల్‌లో ప్రారంభించినట్లు డాక్టర్ కూరపాటి రమేశ్ తెలిపారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, యాంటి క్యూకరీ మెంబర్ డాక్టర్ నరేశ్‌కుమార్ మాట్లాడుతూ ఆధునికయుగంలో ఇంకా పైల్స్‌తో బాధపడేవాళ్లు నాటువైద్యాన్ని సంప్రదిస్తున్నారని, దీంతో సమస్యలు మరింత జటిలమవుతున్నాయన్నారు. ఈ మేరకు ఎన్ఎంసీ తరుపున నకిలీ వైద్యులపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ర్యాలీలో డాక్టర్ మన్మోహన్ రాజు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నరేశ్, డాక్టర్ రాధిక, డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ తాళ్ల రవి, డాక్టర్ మధు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

హనుమకొండ, నవంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం సుబేదారి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు ఉటుకూరి అశోక్ అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా భోగేశ్వర్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వినడాలన్నారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయ, ఉద్యోగులకు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముజాహిద్ ఆలీ, కార్యదర్శి పీ సురేశ్ బాబు, బీ జగన్ మోహన్, వీరాస్వామి, మల్లికార్జున్, బీ ప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో నారాయణ

నడికూడ, నవంబర్ 21 : మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ కణ్ణం నారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల విద్యా ప్రగతిపై చర్చించారు. పదో తరగతిలో విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఐదో తరగతి విద్యార్థి సపియాను తహసీల్దార్ నాగరాజు దత్తత తీసుకున్న విషయాన్ని తెలుసుకొని ఆర్డీవో అభినందించారు. అలాగే, పాఠశాలకు లైబ్రరీ, ల్యాబ్‌కు సంబంధించిన సౌకర్యాలను కల్పించడంలో కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో హనుమంతారావు, హెచ్ఎం కృపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన జర్నలిస్టులకు శిక్షణ

హనుమకొండ, నవంబర్ 21 : తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలోని గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ నెలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను సంబంధిత పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

మేయర్‌ను కలిసిన కాంట్రాక్టర్లు

వరంగల్,నవంబర్ 21 : నూతనంగా ఎన్నికైన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యాలయంలో ఆమెను కలసి పూల మొక్కను అందజేశారు. నగరాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడంలో కృషి చేసినందుకు మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పూజరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి మధుసూదన్, ఉపాధ్యక్షులు మేకల రమేశ్, దూకుడు సోమయ్య, సిలివేరు కోటేశ్వర్, బొంత సోమయ్య, ఒర్సు ఎల్లయ్య, సలహాదారు గోల్కొండ సాంబయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఒప్పందం కుదుర్చుకుంటున్న నిట్ డైరెక్టర్

నిట్, హెచ్‌సీ రోబోటిక్స్ మధ్య ఒప్పందం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 21: వరంగల్‌లోని ఎన్ఐటీలో స్థాపించిన 'డ్రోన్స్ అటానమస్ వెహికల్స్' సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద సహకార పరిశోధన కోసం హైదరాబాద్ హెచ్‌సీ రోబోటిక్స్ మధ్య ఎంఓయూ కుదుర్చుకున్నారు. స్వదేశీ ఇంటెలిజెంట్ డ్రోన్, నిఘా వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధికి సంబంధించిన వివిధ ఉమ్మడి ప్రాజెక్టులపై కలిసి పనిచేస్తాయని, విద్యార్థులు, అధ్యాపకులకు హెచ్‌సీ రోబోటిక్స్ శిక్షణ ఇస్తుందని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. డ్రోన్ ఆధారిత స్వయంప్రతిపత్త నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. అలాగే ఎన్ఐటీ, పీహెచ్ఎన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, పుణే మధ్య మరో మెమోరాండం కూడా మార్పిడి జరిగిందని, పీహెచ్ఎన్ టెక్నాలజీ తన సొంత ఖర్చుతో ఎన్ఐటీలో రోబోటిక్స్ శిక్షణ, పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీ రోబోటిక్స్ నుంచి డాక్టర్ రాధాకిషోర్, డాక్టర్ దిలీప్, పీహెచ్ఎన్ టెక్నాలజీ నుంచి సచిన్ బడోల్, డీన్స్ ప్రొఫెసర్ రతీశ్‌కుమార్, ప్రొఫెసర్ వేణువినోద్, ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్ ఆంజనేయులు, ప్రొఫెసర్ పీ శ్రీహరిరావు, ప్రొఫెసర్ ఎం సతీశ్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాల్లో విద్యార్థుల ప్రతిభ

శాయంపేట : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో భిక్షపతి

ఆత్మకూరు : జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శాయంపేట/ఆత్మకూరు/ధర్మసాగర్/ఐనవోలు, నవంబర్ 21: చెకుముకి సైన్స్ సంబురాల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శాయంపేటలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశ